తాగునీటి సమస్యను పరిష్కరించండి..

అబిడ్స్ ఫిబ్రవరి 15 : రాబోయే వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ ఎస్ నాయకులు ఎం ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన వాటర్ వర్క్స్ డివిజన్ 4 జనరల్ మేనేజర్ జాన్ షరీఫ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. వేసవిలో నియోజకవర్గ పరిధిలోని పాడైన బోర్ వెల్స్, పవర్ బోర్లకు మరమ్మతులు చేయించాలని కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్, నరేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

మెహిదీపట్నం ఫిబ్రవరి 15 : నగరంలోని నెహ్రూనగర్‌కు చెందిన సాలెహా ముస్కాన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 2 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. శనివారం ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ ఖాద్రి ఆ ఎల్ఓసీ పత్రాన్ని బాధితుడికి అందజేశారు.

'ట్రాఫిక్' స్పెషల్ డ్రైవ్

మెహిదీపట్నం ఫిబ్రవరి 15 : నానల్‌నగర్ సాలార్‌జంగ్‌కాలనీ వద్ద శనివారం ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లంగర్‌హౌస్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య రాంగ్ రూట్‌లో వస్తున్న వాహనదారులను ఆపి కౌన్సెలింగ్ నిర్వహించారు. మరోసారి ఇలా చేయవద్దని వారిని హెచ్చరించారు.

పోరాట యోధుడు.. సేవాలాల్ మహారాజ్

- చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. సూర్యధనుంజయ
- అంతటా సేవాలాల్ జయంతి

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 15 : సంత్ సేవాలాల్ మహారాజ్ అన్ని కులాల హక్కుల కోసం పోరాడిన మహానీయుడని చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ సూర్యధనుంజయ అన్నారు. శనివారం కోటి మహిళా విశ్వవిద్యాలయ ఆవరణలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ చేసిన సామాజిక సేవలను వివరించారు. బ్రిటీష్ ప్రభుత్వం గిరిజనులు పైన చేసిన ధమనకాండకు వ్యతిరేకంగా సేవాలాల్ విరోచిత పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లోకపావని, విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మితోపాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అబిడ్స్ : మాలకుంటలో..

డీఎంహెచ్ఎస్ కార్యాలయంలో..

కోఠిలోని డీఎంహెచ్ఎస్ కార్యాలయ ఆవరణలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా తెలంగాణ ట్రైబల్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్య దర్శి తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు

సేవాలాల్‌కు నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్

సుల్తాన్‌బజార్ : సేవాలాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ సూర్యధనుంజయ,అధ్యాపకులు

మాలకుంటలో..

అబిడ్స్ : సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం మాలకుంటలో ఘనంగా నిర్వహించారు. జగపతి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు జంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోహిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ పరిధిలో...

చార్మినార్ : సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని బీఆర్ఎస్ కిషన్‌బాగ్ డివిజన్ నాయకులు సాయికుమార్ అన్నారు. శనివారం సేవాలాల్ మహారాజ్ జయంతిని నంది ముసలికుడా ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ తన జీవితాంతం సమాజ ఉన్నతికోసం పోరాడారని కొనియాడారు.

మరోసారి కూలిన నాలా పైకప్పు

అబిడ్స్ ఫిబ్రవరి 15 : గోషామహల్ ప్రధాన రహదారిలో నాలా పైకప్పు మరోసారి కూలింది. కొన్ని నెలలుగా గోషామహల్ చాక్ నా వాడి మీదుగా వెళ్లే నాలా పైకప్పు పలుమార్లు కూలింది. ఇటీవల నాలా పైకప్పు నిర్మిస్తుండగా కొద్ది భాగం కుప్పకూలింది. మరికొద్ది రోజులకు ప్రధాన రహదారి ప్రాంతంలో కూలగా శనివారం రాత్రి ప్రధాన రహదారికి వెడల్పులో నాలా కుప్పకూల డంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. విషయం తెలుసుకున్న గోషా మహల్ డివిజన్ కార్పొరేటర్ లాలీసింగ్ ఆ ప్రాంతాన్ని సందర్శించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. అధికారులు నాలా మొత్తం పైకప్పు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై వాహన రాకపోకలు పెద్ద ఎత్తున సాగుతూ ఉంటాయని పైకప్పు కూలితే పరిస్థితి ఏమిటని, అధికారులు పట్టించుకోకుండా పోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ కమిషనర్ ఈ ప్రాంతాన్ని సందర్శించి నాలా పైకప్పు పరిశీలించి మొత్తం నాలా పైకప్పు నిర్మించేందుకు అవసరమైన నిధులను కేటాయించాలని ఆయన కోరారు.

గణితంలో విద్యార్థుల ప్రతిభ

చార్మినార్, ఫిబ్రవరి 15: నేర్చుకుంటే గణితం కష్టమేమీ కాదని, మక్కువ పెంచుకుంటే ఎంతటి పజిల్స్‌నైనా సులువుగా ఛేదించవచ్చని ఫోకస్ స్కూల్ ఉపాధ్యాయులు తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు నిర్వహించిన గణిత ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఫలక్‌నుమా ప్రాంతానికి చెందిన అమీరా ఖాతూన్, రమ్షా జాస్మిన్ గణితంలో పజిల్స్‌ని సులువుగా పరిష్కరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్స్ అవార్డులను అందజేశారు.

రాష్ట్ర వైద్యారోగ్యశాఖలో సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి

వైద్యారోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన ప్రభుత్వ వైద్యులు

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 15 : వైద్యారోగ్య శాఖలో సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వ వైద్యుల సంఘం తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ నరహరి, సెక్రటరీ జనరల్ డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్ అన్నారు.శనివారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ వైద్యుల బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీనియర్ వైద్యులకు వివిధ పోస్టుల భర్తీలో అన్యాయం జరుగుతుందన్నారు. జీఓ నంబర్ 142 రద్దుపై వారు మంత్రికి వివరించారు. స్పెషాలిటీ వైద్యులు జనరల్ లైన్‌లో ఉన్న పోస్టులను అక్రమ పద్ధతిలో పొందుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చారు. టైం బౌండ్ ప్రమోషన్స్ ద్వారా మాత్రమే దీనిని నివారించవచ్చని పేర్కొన్నారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిధిలోని ప్రజారోగ్య వైద్యులకు పదోన్నతులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని వివరించారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ మరోసారి సమావేశమై అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం కోశాధికారి డాక్టర్ రవూఫ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ కృష్ణారావు, పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మాల సంఘాల జేఏసీ వినతి

ఉప ముఖ్యమంత్రి భట్టికి వినతిపత్రం అందజేస్తున్న మాల సంఘాల జేఏసీ నాయకులు

సుల్తాన్ బజార్,ఫిబ్రవరి 15 : ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం జరుగుతుందని రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు బేర బాలకిషన్(బాలన్న), జీ. చెన్నయ్య, చెరుకు రామచందర్ అన్నారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మాల సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి మద్దతుదారులుగా ఉన్న మాలలను వర్గీకరణ పేరుతో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆటలాడుకుంటున్నదని అన్నారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ బలి కాకూడదని పేర్కొన్నారు. ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వర్గీకరణ బిల్లు పూర్తిగా అశాస్త్రీయంగా ఉందని, బిల్లు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి నష్టమని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచిన విధంగా ఎస్సీలకు 18శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని మాల సంఘాలు నినదిస్తున్నాయన్నారు.

341 ఆర్టికల్ ప్రకారం.. రాజ్యాంగ సవరణ ద్వారానే చేయాలి కానీ.. బ్లాక్మెయిల్ రాజకీయాలకు తలొగ్గి తెలంగాణలో బీజేపీని తేపడానికి. మనువాదులు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని, ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు తాళ్లపల్లి రవి, గురువుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్లతో పాటు 32 మాల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- పశు సంవర్ధకశాఖ సంచాలకులు డాక్టర్ గోపి

సుల్తాన్ బజార్,ఫిబ్రవరి 15. బర్డ్ ఫ్లూ ప్రబలుతున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పశు వైద్య, పశు సంవర్ధకశాఖ సంచాలకులు డాక్టర్ బీ. గోపి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ మేరకు పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 9100797300 వాట్సాప్ నంబర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తమ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎక్కడనా పక్షులు ఎక్కువగా చనిపోతే వాట్సాప్ నంబర్ 9100787300కు సమాచారం తెలుపాలని ప్రజలకు సూచించారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వీకెండ్ సందడి

అబిడ్స్ ఫిబ్రవరి 15 : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన మరో మూడు రోజుల్లో ముగియనున్నది. శనివారం వీకెండ్ కావడంతో సందర్శకులు భారీగా తరలివచ్చారు. మధ్యాహ్నం నుంచే సందర్శకుల తాకిడి కనిపించింది. అనంతరం స్టాల్స్‌లో కొనుగోలు చేపట్టారు. ఫుడ్ కోర్టులు, అమ్యూజ్మెంట్ పార్కులు సందర్శించారు.అయితే సందర్శకుల రద్దీ అధికం కావడంతో ఎంజే మార్కెట్ నాంపల్లి గోషామహల్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది.

షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చాంద్రాయణగుట్ట ఫిబ్రవరి 15 : ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. శనివారం యాకుత్‌పురా నియోజకవర్గంలోని రెయిన్‌బజార్‌లో పత్తర్‌గట్టి కార్పొరేటర్ సోయల్ ఖాద్రితో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్‌మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

ఫిల్టర్ బెడ్స్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్

మెహిదీపట్నం ఫిబ్రవరి 15 : రంజాన్ మాసం, వేసవికాలం వస్తున్నందున ప్రజలకు తాగునీటి ఇబ్బందుల్లేకుండా జలమండలి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. శనివారం సాయంత్రం షేక్‌పేట్ ఫిల్టర్ బెడ్స్‌లో ఎమ్మెల్యే జలమండలి ఆపరేషన్స్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, గోషామహల్ సీజీఎం వినోద్‌భార్గవతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్‌లో పలు సమస్యలను వారితో చర్చించారు. రంజాన్ మాసం వస్తున్నందున నీటి కష్టాలు లేకుండా కుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ నసీరుద్దీన్. ఎంఐఎం నాయకులు మొహమ్మద్ హరూన్ ఫర్హాన్ రాన్, వజీ ఉజ్మ సిద్ధికి తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలే కీలకం

జియాగూడ, ఫిబ్రవరి 15 : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ అన్నారు. శనివారం జియాగూడ డివిజన్ పరిధిలోని ఇమాంపురలో నవ భారత్ సంఘం అధ్యక్షుడు మధిర సత్యనారాయణ నేతృత్వంలో బస్తీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీసీపీ ప్రారంభించారు. అనంతరం డీసీపీ చంద్ర మోహన్, కూల్సుంపురా ఏసీపీ మునావర్, ఇన్స్పెక్టర్ సునీల్, కార్పొరేటర్ దర్శన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలతో నేరాలను అదుపు చేయవచ్చన్నారు. ఇమంపురాలో బొడ్రాయి, రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో డీసీపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఎంప్లయీస్ యూనియన్ అధ్యక్షుడు జి. లక్ష్మి నారాయణ, స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె సునీల్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు..

వైశ్యహాస్టల్‌లో డీలక్స్ రూమ్స్‌ను ప్రారంభించిన చైర్మన్ తదితరులు

అంబర్‌పేట, ఫిబ్రవరి 15 : విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవడం సాధ్యమవుతుందని వైశ్య హాస్టల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ జి.ధనుంజయ్ అన్నారు. శనివారం కాచిగూడలోని వైశ్య హాస్టల్‌లో రెనోవేషన్ చేసిన డీలక్స్ రూమ్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ధనుంజయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో వైశ్య హాస్టల్ ట్రస్ట్ బోర్డు కార్యదర్శి విశ్వనాథం నాగేశ్, కోశాధికారి రఘువీర్, హాస్టల్ అధ్యక్షుడు రాజేశ్వర్, పి.రాజేశ్వర్‌రావు, జి.చంద్రయ్య, కె.భాస్కర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల ఫోరం ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌రావు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 15 : మానవ హక్కుల సంఘం తెలంగాణ ఉపాధ్యక్షుడిగా కందుల శ్రీనివాస్‌రావు నియమిస్తూ ఫోరం జాతీయ పరిపాలనా అధ్యక్షుడు గంటా స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో చిన్నారుల హక్కులు, మహిళల హక్కుల భద్రత కోసం కృషి చేస్తానన్నారు. సమాజంలో ఎక్కడ మానవ హక్కులకు భంగం కలిగినా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఐస్‌క్రీమ్ అమ్ముతూ గుండెపోటుతో వ్యక్తి మృతి

మెహిదీపట్నం ఫిబ్రవరి 15: రోడ్డుపై ఐస్‌క్రీమ్ అమ్ముతూ జీవిస్తున్న ఓ వ్యక్తి గుండెపోటుతో మృతి చెందిన ఘటన హుమాయూన్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఇన్స్పెక్టర్ మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన చేది లాల్ (56) 15 సంవత్సరాలుగా అస్ ప్యాంక్ ఫస్ట్ ఆన్సర్‌లో నివసిస్తూ ఐస్ క్రీమ్ అమ్ముకుంటూ జీవిస్తున్నాడు. శుక్రవారం రాత్రి విజయనగర్ కాలనీ సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద కుప్పకూలిపోయాడు. స్థానికులు గమనించి దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతదేహానికి ఉస్మానియాలో మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

రౌడీషీటర్ అరెస్ట్

చాంద్రాయణగుట్ట/ చార్మినార్, ఫిబ్రవరి 15 : కత్తి పట్టుకు తిరుగుతున్న ఓ రౌడీ షీటర్‌ను దక్షిణ మండలం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఫలక్‌నుమా పోలీసులతో కలిసి శనివారం రాత్రి అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ అందే శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం... ఫలక్‌నుమాలో నివసించే మహమ్మద్ అన్సార్ అలియాస్ కయుంబ(24) ఏసీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. ఇతడు ఒక హత్య, దోపిడీ కేసుల్లో నిందితుడిగా ఉండడంతో ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్లో రౌడీ షీటర్ నమోదై ఉన్నది. శనివారం రాత్రి ఫలక్‌నుమా ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు కలిసి పట్టుకున్నారు.

చట్టపరమైన నైపుణ్యాలకు.. మూట్ ట్రిబ్యునల్ పోటీలు

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ శ్రావణ్‌కుమార్

అవార్డులను బహుకరిస్తున్న తెలంగాణ హైకోర్టు జస్టిస్ ఎన్‌వీ శ్రావణ్‌కుమార్

రవీంద్రభారతి, ఫిబ్రవరి 15 : మూట్ ట్రిబ్యునల్ పోటీలు చార్టెడ్ అకౌంటెంట్, లా విద్యార్థులకు చట్టపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని హైకోర్టు న్యాయమూర్తి ఎన్‌వీ శ్రావణ్‌కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ భాస్కర అడిరియంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టాక్స్‌బార్ అసోసియేషన్ 4వ మూట్ ట్రిబ్యునల్ పోటీలు 2025 నిర్వహించింది. సుమారు 300 మంది క్యాలిఫైడ్ చార్టెడ్ అకౌంటెంట్, లా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా ఆదాయపు పన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్,హైదరాబాద్ జోన్, జుడీషియల్ సభ్యుడు కె.నరసింహాచారి, అకౌంటింగ్ సభ్యుడు మధుసూదన్ సాద్వియా జడ్జిలుగా వ్యవహరించారు. పోటీలను ఆదాయపు పన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్ హైదరాబాద్ జోన్ ఉపాధ్యక్షుడు విజయ్‌పాల్‌రావు ప్రారంభించారు. జస్టిస్ ఎన్‌వీ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ టాక్స్‌బార్ అసోసియేషన్ వృత్తిపరమైన పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీల్లో మొత్తం 10 జట్లు పాల్గొనగా సీజేపీ కస్టలైంట్స్ స్వర్ణ పతకం, కో కాస్య పతకంను గెలుచుకున్నాయి. కార్యక్రమంలో ట్రిబ్యునల్ పోటీల చైర్మన్ అమృత్‌కుమార్‌కోట, హితేష్ జైన్, చంద్రశేఖర్ వేముల, రామ్‌దేవ్ బూత్డా, అశీష్ జోసి తదితరులు పాల్గొన్నారు.

పలువురు పాత నేరస్తుల అరెస్ట్

- 13 తులాల బంగారు, 29 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం

మెహిదీపట్నం ఫిబ్రవరి 15 : జల్సాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తులను లంగర్ హౌస్ పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు వారి వద్ద 13 తులాల బంగారు, 29 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి దక్షిణ పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో డీసీపీ చంద్రమోహన్ అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్ధిఖీ, గోల్కొండ ఏసీబీ సయ్యద్ ఫయాజ్, అదనపు ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎస్ఐ రాఘవేంద్రతో కలిసి వివరాలు వెల్లడించారు. జనవరి 15న లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధి శేఖర్ గౌడ్ ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు శనివారం చోరీకి పాల్పడిన ముగ్గురిని పట్టుకున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన ఆరె సాయి(19) కూకట్‌పల్లిలో ఉంటూ టైల్స్ వర్క్ చేస్తూ జీవిస్తున్నాడు. అతడితోపాటు తిరుమలగిరిలో నివసించే డేవిడ్ రాజ్(18), మాగంటి సాయి కుమార్(22) పాత నేరస్తులు. వీరు ముగ్గురు ఆరు దొంగతనాలకు పాల్పడ్డారు. వంద రోజుల్లో జరిగిన ఈ చోరీల్లో దొరికిన వేలిముద్రలు, సీసీ పుటేజీల ఆధారంగా ముగ్గురు నిందితులను పోలీసులు శనివారం పట్టుకున్నారు. వారి వద్ద 13 తులాల బంగారు, 29 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ చంద్రమోహన్ తెలిపారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

మరో ఇద్దరు..

చార్మినార్ : కరుడుగట్టిన ఇద్దరు రౌడీ షీటర్లను సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. చాంద్రాయణగుట్ట, బార్కస్ ప్రాంతానికి చెందిన పాత నేరస్తుడు హబీబ్ తలా బిన్ అబ్దుల్ ఖదీర్ ఇద్రిస్(27) అలియాస్ హబీబ్ తలా చాంద్రాయణగుట్ట, మాదన్నపేట్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్‌గా కొనసాగుతున్నాడు. హబీబ్ తలా 18 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. కోర్టుల్లో విచారణకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న హబీబ్‌ను అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

అదేవిధంగా చంచల్‌గూడకు చెందిన ఆనంద్ అగర్వాల్ (27) అలియాస్ మహమ్మద్ జోయబ్, అలియాస్ ఎలుక అలియాస్ అన్ను పాత నేరస్తుడు. మాదన్నపేట్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్‌గా కొనసాగుతున్నాడు. ఆనంద్ అగర్వాల్‌కు 11 కేసుల్లో ప్రమేయం ఉందని టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాస్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆనంద్ ఇంటిపై శనివారం దాడులు నిర్వహించారు. ఆనంద్‌ను అరెస్టు చేసి అతడి వద్ద 2.3కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డీసీపీ తెలిపారు.

రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టండి..

సమస్యలు తెలుసుకుంటున్న కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్

అంబర్‌పేట, ఫిబ్రవరి 15 : కాచిగూడ డివిజన్‌లోని లింగంపల్లి, బాలప్పబాడ, కుర్మబస్తీ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్ శనివారం పర్యటించారు. ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. జీహెచ్ఎంసీ ఏఈ ప్రశాంత్‌తో కలిసి గుంతలుగా మారిన రోడ్లను పరిశీలించారు. వెంటనే ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని ఏఈకి సూచించారు.

తెలంగాణ సీసీఐ నూతన అధ్యక్షుడిగా భీమిరెడ్డి

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 15 : కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మామిడి భీమ్‌రెడ్డి నియమితులయ్యారు. శనివారం సీసీఐ అధ్యక్షుడిగా నియమిస్తూ జాతీయ సీసీఐ చీఫ్ పాటర్న్ డాక్టర్ అనంతశర్మ అధికారిక ఉత్తర్వులు విడుదల చేశారు. తనను సీసీఐ తెలంగాణ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ చీఫ్ పాటర్న్ డాక్టర్ అనంతశర్మ, ప్రెసిడెంట్ ప్రీతి పాండ్యా, ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్, సెల్వ రాజ్, హరిబాబు, నేషనల్ సెక్రటరీ శంకర్‌లాల్ చౌరాసి, శివపార్వతికి భీమ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

20న దర్శకుడు జంధ్యాలకు పురస్కారం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 15 : శ్రుతిలయ, సీల్‌వెల్ కార్పొరేషన్, కళాకారుల ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో